వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం 26 ఆగస్టు 2026



## బీసీల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు బి.పి.మండల్


### గౌర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా యూనియన్ అధ్యక్షుడు బాషవేణి మల్లేశం యాదవ్

కరీంనగర్,ఆగస్టు 25(వాయిస్ టుడే): భారతదేశంలో వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి,సామాజిక సమానత్వానికి బాటలు వేసిన మహనీయుడు,బీహార్ మాజీముఖ్యమంత్రి,మండల్ కమిషన్ చైర్మన్ స్వర్గీయ బింధేశ్వరి ప్రసాద్ మండల్ (బి.పి.మండల్) అని గౌర్రెల పెంపకం దారుల సహకార సంఘం కరీంనగర్ జిల్లా యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ అన్నారు.బి.పి. మండల్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా యూనియన్ కార్యాలయంలో పాలకవర్గం సభ్యులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ మల్లేశం యాదవ్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ వర్గాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో 27శాతం రిజర్వేషన్లు దక్కేలా బి.పి.మండల్ చేసిన సిఫార్సులు దేశ చరిత్రలోనే విప్లవాత్మక మార్పుకు నాంది పలికాయని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు.ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ,డైరెక్టర్ లు కాల్వ సురేష్ యాదవ్,బండి మల్లయ్య యాదవ్,సందవేని ప్రసాద్ యాదవ్,దుబాసి చందు, సిబ్బంది అహ్మద్ పాష,ఎన్ ప్రశాంత్ పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నోలో ఘనంగా ఓనం ఉత్సవాలు

కరీంనగర్,ఆగస్టు 25(వాయిస్ టుడే): కేరళలో అత్యంత వైభవంగా జరుపుకునే ముఖ్యమైన పండుగ ఓనం పండుగని,ఇది మహాబలి చక్రవర్తి జ్ఞాపకార్థం మరియు ఆయన ప్రజలపై చూపిన ప్రేమకు ప్రత్యేకంగా భావిస్తారని,ఈ పండుగ పంటల పండుగగా ప్రసిద్ధి పాఠశాల నిర్వాహకులు తెలిపారు.స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఓనం పండుగ పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక వేడుకలలో వారు మాట్లాడుతూ ఓనం పంటల పండుగగా కూడా ప్రసిద్ధి చెందినదని,ఇళ్ళ ముందు పూలతో అందంగా ఏర్పాటు చేస్తారని అదేవిధంగా పడవల పోటీలు ఓనం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు



## ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్ టాప్ సోలార్ సిస్టం

### సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకోండి

### కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ ఆగస్టు,25(వాయిస్ టుడే): పేదలపై విద్యుత్ భారాన్ని తగ్గించడం, తద్వారా కర్బన ఉద్గారాలు,వాతావరణ కాలుష్యాన్ని నివారించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని తీసుకువచ్చిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.జైవిక్ కంపెనీ భాగస్వామ్యంలో తెలంగాణలో ఈ పథకాన్ని అమలు చేయడానికి మారుతి ఏజెన్సీస్ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.మారుతి ఏజెన్సీస్ నిర్వాహకుడు తిప్పారపు ఆంజనేయులు,ఆ సంస్థ ప్రతినిధులు దేవోజు వెంకటరమణాచారి,తిప్పారపు రవివర్మలతో కలసి ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2027 మార్చి నాటికి దేశంలోని కోటి కుటుంబాలకు సౌర విద్యుత్ అందించే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తున్నదని తెలిపారు.ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్ టాప్ సోలార్ స్కీమ్ గా ఆయన అభివర్ణించారు. ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి సగటున రూ.77,800 సహాయం అందుతుందన్నారు. ఒక కిలో వాట్ వరకు రూ.30,000,రెండు కిలోవాట్లకు రూ.60000, మూడు కిలోవాట్లకు 78 వేల సబ్సిడీ లబ్ధిదారులకు లభిస్తుందన్నారు.ఈ పథకం ద్వారా తమ గృహాలకు అవసరమైన విద్యుత్తును వాడుకొని మిగిలిన విద్యుత్తును లబ్ధిదారులు డిస్కంలకు విక్రయించడం ద్వారా ఆదాయం పొందవచ్చని సూచించారు.ఈ పథకానికి సంబంధించిన వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన మారుతి ఏజెన్సీస్ నిర్వాహకులను కోరారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని రక్షించండి

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



తిమ్మాపూర్,ఆగస్టు 25(వాయిస్ టుడే): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపు నిచ్చారు. తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటడం ద్వారా మానకొండూర్ నియోజకవర్గంలో వన మహోత్సవ కార్య క్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పంచాయతీ ఆవరణలో పలు మొక్కలు నాటి వాటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం కారణంగా అనేక అనర్థాలుచోటుచేసుకుంటున్నాయని అన్నారు.వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు,వర్షపాతం అసమతుల్యత వంటి సమస్యలకు పర్యావరణ కాలుష్యం కూడా ఒక కారణమని పేర్కొన్నారు.భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రస్తుతం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ సమతుల్యతను సాధించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.కేవలం మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తికాదని,వాటిని కాపాడి పెంచినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. గ్రామ పంచాయతీలు,ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, మహిళలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి పచ్చదనాన్ని పెంపొందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ప్రతి కుటుంబం కనీసం కొన్ని మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు.మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, భూగర్భ జలాల పరిరక్షణకు కూడా దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వన మహోత్సవంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్,నుస్తులాపూర్ పాక్స్ చైర్మన్ మొరపల్లి రమణారెడ్డి,ఎంపీడీవో నంగునూరు రాజీవ్ మల్హోత్రా,ఎంపీ ఓ శ్రీనివాస్,స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్,ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి,జి పి ఏపీఎం సంపత్,ఫారెస్ట్ జిల్లా రేంజ్ ఆఫీసర్ కిరణ్మయి,చైతన్య ఆనంద్,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అన్వర్ హుసేన్,మాజీ ఎంపీపీలు కుంట రాజేందర్ రెడ్డి,శ్రీగిరి రంగారావు,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,అల్లాడి రఘునాథరావు,బైరి చంద్రమౌళి,గోపు మల్లారెడ్డి,మామిడి అనిల్ కుమార్, బుధాకరు శ్రీనివాస్,కమలాకర్, కనకమల్లు,కొండల్ రెడ్డి,అంకూస్, పోతుగంటి శ్రీనివాస్,ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్,మాహత్మ నగర్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగంలో మౌలిక సౌకర్యాల కల్పన

### దేవంపల్లిలో సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



మానకొండుర్,ఆగస్టు 25(వాయిస్ టుడే): విద్యుత్ రంగంలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మానకొండూర్ మండలం దేవంపల్లి గ్రామంలో రూ.3.06 కోట్లతో నెలకొల్పిన 33 /11 కేవీ విద్యుత్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు,ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అందులో భాగంగానే విద్యుత్ రంగంలో మౌలిక వసతులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు, గృహ వినియోగదారులకు లోవోల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం విద్యుత్ ఉప కేంద్రాలను నెలకొల్పుతున్నదని చెప్పారు.ఈ క్రమంలో విద్యుత్‌ను ప్రతి ఒక్కరూ పొదుపుగా వాడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ విద్యుత్ కేంద్రం ఏర్పాటుతో దేవంపల్లి,లలితాపూర్,అన్నారం గ్రామాలకు విద్యుత్ సమస్యలు తీరుతాయన్నారు.దీని పరిధిలో 675 వ్యవసాయ కనెక్షన్లు,2316 డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయని, వీటికి లోవోల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. అంతే కాకుండా ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు వల్ల గంగిపల్లి, మానకొండూర్ సబ్ స్టేషన్లకు లోడ్ భారం తగ్గుతుందని ఆయన చెప్పారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో విద్యుత్ అవసరాలు మరింత పెరిగినా వాటిని ఎదుర్కొనే విధంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని డాక్టర్ కవ్వంపల్లి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎంపీడీవో వీవీ వరలక్ష్మి,తహసీల్దార్ విజయ్ కుమార్,సర్పంచ్ బండారుపల్లి శ్రీనివాస్, విద్యుత్ శాఖ జిల్లా పర్యవేక్షక ఇంజినీర్ రవీందర్,డివిజనల్ ఇంజినీర్ ఎం.తిరుపతి, ఏడీలు ఎస్ నరేందర్,లక్ష్మీపతిరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,దేవంపల్లి ప్యాక్స్ చైర్మన్ రొంటాల లక్ష్మారెడ్డి, ఊటూరు ప్యాక్స్ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు,పార్టీ నాయకులు వరహాల చారి,టేకుమల్ల అంజయ్య,రేమిడి శ్రీనివాస్ రెడ్డి,మర్రి ఓదెలు,రామిడి తిరుమల్ రెడ్డి,బక్కారెడ్డి,తోట శ్రీనివాస్,దూలం వీరస్వామి,ఇర్ఫాన్ పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

కరీంనగర్,ఆగస్టు 25(వాయిస్ టుడే): జిల్లావ్యాప్తంగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పల్లె సీమల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ,ప్రజలకుఅంటువ్యాధులు,అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో వెట్టిచాకిరిచేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.పంచాయతీ కార్మికులు అందర్నీ రెండవ పిఆర్సి లో గుర్తించి కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దుచేసి కారోబార్,బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కోరారు. రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం మేరకు గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికులందరికీ ప్రతి నెల ఒకటో తారీకు అకౌంట్లో వేతనాలు జమ చేయాలని డిమాండ్ చేశారు.వయసు పైబడి, అనారోగ్యం పాలైన మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను వెంటనే నమోదు చేసి పర్మినెంట్ చేయాలన్నారు.గ్రామాల్లో కొందరు సర్పంచులు తమ ఇష్టం వచ్చినట్లు కార్మికులను తొలగిస్తున్నారని ప్రభుత్వం స్పందించి చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. మరణించిన కార్మికుల దాన సంస్కారాలకు కనీసం తక్షణ సహాయం 30 వేలు అందించాలన్నారు.గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికుల్లో నూటికి 90 శాతం బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల వారే పని చేస్తున్నారని,వీరి పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా ఉండడం శోచనీయమన్నారు.రాష్ట్ర సర్కార్ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు డి నరేష్ పటేల్, నాయకులు పాల్గొన్నారు.

## దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం

### భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ఆగస్టు 25 (వాయిస్ టుడే):చొప్పదండి నియోజకవర్గంలోనీ పోతారం చెరువులో భూములు కోల్పోయిన కోనాపూర్,తిర్మలాపూర్ గ్రామాల ప్రజల దశాబ్దాల సమస్యకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవతో రైతుల కష్టాలు తీరాయి.ఏళ్ల తరబడి ఎదురుచూసిన సమస్యకు పరిష్కారం లభించడంతో ఆ గ్రామాల ప్రజల ఆనందానికి అవధుల్లేవు.ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి ఇచ్చిన మాటకు కట్టుబడి భూములు కోల్పోయిన భూ నిర్వసితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ద్వారా ప్రత్యేక చొరవ తీసుకొని (48,11,880/-) నలభై ఎనిమిది లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ఎనాబై రూపాయలు మంజూరు చేయించి చెక్కులను భూ నిర్వసితులకు చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం పంపిణి చేశారు.






## అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్

### సభ్యుల పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

కరీంనగర్,ఆగస్టు 25(వాయిస్ టుడే): అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137-ఏ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 1,200 మొక్కలను నాటే కార్యక్రమం నిర్వహించారు. ఆరు రోజుల పాటు నిర్వహించారు. ఆగస్టు 24న ఇంజనీర్ కోలా అన్నారెడ్డి పుట్టినరోజు సందర్భంగా, ఆగస్టు 25న బి. తిరుపతి రాజు పుట్టినరోజు సందర్భంగా,ఆగస్టు 26న శాస్త్రి పుట్టినరోజు సందర్భంగా, ఆగస్టు 27న కరీంనగర్ డిస్ట్రిక్ట్ 137- ఏ గవర్నర్ కొంజర్ల మహేష్ పుట్టినరోజు సందర్భంగా,అలాగే ఆగస్టు 30న చెరిమాల వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంజనీర్ కోల అన్నారెడ్డినీ ఘనంగా సన్మానించి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణను ప్రధాన లక్ష్యంగా చేసుకుని అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 137- ఏ నిరంతరం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు.ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి,డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్,జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్,ఈద కుమారస్వామి,పుల్లెల శ్యామ్, సాగర్ రెడ్డి,పండుగ నాగరాజు, సీహెచ్ వెంకటేశ్వర్లు,సోమవారపు వెంకన్న,గాలిపల్లి నాగేశ్వర్ తదితర ముఖ్య నాయకులు,శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**